TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్



WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354



హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-101 | పేజీలు:-4 | గురువారం 19- 03 - 2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM


## అమెరికా వదిలి వెళ్తే రూ. 2.40 లక్షల నగదు



● అమెరికాలో ఉన్న వలసదారులకు ట్రంప్ ప్రభుత్వం భారీ ఆఫర్ ప్రకటించింది.

అమెరికాలో ఉన్న వలసదారులకు ట్రంప్ ప్రభుత్వం భారీ ఆఫర్ ప్రకటించింది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారిని తిరిగి తమ స్వదేశాలకు పంపేందుకు ట్రంప్ ప్రభుత్వం 'ప్రాజెక్ట్ హోమ్‌కమింగ్' మిగతా 2లో

## హార్మూజ్ వద్ద అమెరికా భయానక దాడులు.. ఇరాన్‌కు భారీ నష్టం?




● ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ఇరాన్ సైతం ప్రతిదాడులు చేస్తోంది.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ఇరాన్ సైతం ప్రతిదాడులు చేస్తోంది. ఇలాంటి తరుణంలో హార్మూజ్ జలసంధి విషయంలో అమెరికా ఫుల్ ఫోకస్ పెట్టింది. జలసంధిని తిరిగి తెరిచేందుకు మిగతా 2లో

### రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను

## ప్రారంభించకపోవడం దారుణం



- మొక్కజొన్న రైతుల సమస్యలపై కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన హరీశ్‌రావు.. గన్‌పార్క్ నుంచి బీఆర్ఎస్ సభ్యుల ర్యాలీ
- రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.
- వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు.

రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ మిగతా 2లో

- తెలంగాణ రాజకీయ భవిష్యత్తు మరియు రాష్ట్రంలో సంచలనం రేపుతున్న డ్రగ్స్ కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు
- ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేస్తూ పలు ఆసక్తికర అంశాలను పంచుకున్నారు.
- రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాలకు సీఎం చెక్ పెట్టారు.
- ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే 2028లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.
- జాతీయ స్థాయి పరిణామాలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో 2029లోనే ఎన్నికలు జరిగే సూచనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు
- ఆయన స్టేషన్ బెయిల్ మీద బయట తిరుగుతున్నారు. ఇందులో మా ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదు, చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని స్పష్టం చేశారు.

### "తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడమే

# మా ప్రభుత్వ లక్ష్యం.

**2029లోనే అసెంబ్లీ ఎన్నికలు**

**మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై సీరియస్..**

**డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం..**




తెలంగాణ రాజకీయ భవిష్యత్తు మరియు రాష్ట్రంలో సంచలనం రేపుతున్న డ్రగ్స్ కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారుప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేస్తూ పలు ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాలకు సీఎం చెక్ పెట్టారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే 2028లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయి పరిణామాలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో 2029లోనే మిగతా 2లో

## బీజేపీ కార్యకర్తలపై వరుస దాడులు జరుగుతున్నాయి

డ్రగ్స్ కేసు.. సిట్ అంటేనే కూర్చోవడం: బీజేపీ సెటైర్లు

వందేమాతరాన్ని అవమానిస్తే కాంగ్రెస్ మౌనం!

వందేమాతరం వివాదం: మజ్లిస్‌పై చర్యలు తీసుకోవాలి


తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైరికల్ కామెంట్స్ చేశారు. డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో సిట్ వల్ల ఒరిగేదేమీ లేదన్నారు.



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైరికల్ కామెంట్స్ చేశారు. డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో సిట్ వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. సిట్ అంటేనే కూర్చోవడం అంటూ ఎద్దేవా చేశారు. నాయకులే డ్రగ్స్ పార్టీలో పాల్గొనడం బాధాకరం అని వ్యాఖ్యానించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తాజాగా సాక్షితో మాట్లాడుతూ..'తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలి స్తామని రేవంత్ చెప్పినవన్నీ ఉత్త మాటలే అలా జరిగితే.. ఫాంహౌస్‌కు డ్రగ్స్ ఎలా వచ్చాయి. నాయకులే డ్రగ్స్ పార్టీలో పాల్గొనడం మిగతా 2లో

### ప్రజాపోరాటాలు విజయం సాధిస్తాయని

## దీని ద్వారా నిరూపితమైంది



- 'ఇప్పుడు నమ్మకం వచ్చింది': కవిత ఇంట్రెస్టింగ్ ట్వీట్
- ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో 750 మంది పేదల ఇండ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డా.విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో 750 మంది పేదల ఇండ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, మిగతా 2లో

## రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు..

## దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలి

**ఎంపీల వీడ్కోలు వేళ ప్రధాని మోదీ భావోద్వేగం**

● రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదు : ప్రధాని మోదీ

● పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఆసక్తికర పరిణామాల మధ్య కొనసాగుతున్నాయి



న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఆసక్తికర పరిణామాల మధ్య కొనసాగుతున్నాయి. ఒకవైపు రాజ్యసభలో పదవీ విరమణ పొందుతున్న సభ్యులకు వీడ్కోలు పలుకుతూ ప్రధాని మోదీ ప్రసంగించగా, మరోవైపు ఎల్పీజీ సంక్షోభంపై విపక్షాలు కేంద్రాన్ని చుట్టుముట్టాయి.రాజ్యసభ నుంచి పదవీ విరమణ పొందుతున్న ఎంపీలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ.. దేశ నిర్మాణంలో, పార్లమెంటరీ చర్చల్లో వారు పోషించిన పాత్రను కొనియాడారు. సభలో చోటుచేసుకున్న మిగతా 2లో

### మమ్ముల్ని ప్రేమించారు..


# మోదీని పెళ్లి చేసుకున్నారు

**గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసు**

● ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే రాజ్యసభలో నవ్వులు పూయించారు.

● రాజ్యసభ నుంచి రిటైర్ అవుతున్న నేపథ్యంలో.. సభలో వీడ్కోలు ప్రసంగం చేశారు.

● తన రాజకీయ జర్నీ గురించి కొంత వివరించారు. ప్రస్తుత కాలపరిమితి ముగియడంతో.. మాజీ ప్రధాని దేవగౌడ, ఎన్సీపీ నేత శరద్ పవార్ కూడా వీడ్కోలు తీసుకుంటున్నారు.



ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే ఇవాళ రాజ్యసభలో నవ్వులు పూయించారు. రాజ్యసభ నుంచి రిటైర్ అవుతున్న నేపథ్యంలో.. సభలో వీడ్కోలు ప్రసంగం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన సభలో మిగతా 2లో

## బీజేపీలోకి ఆహ్వానిద్దామా?



- కాంగ్రెస్ పార్టీకి త్వరలో రాజీనామా చేస్తానని ప్రకటించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి తదుపరి రాజకీయ అడుగులు ఏ పార్టీ వైపు అనేది రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.
- ఈ నేపథ్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్.. జీవన్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ప్రపోజల్‌ను రాష్ట్ర నాయకత్వం ముందు ఉంచినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

కాంగ్రెస్ పార్టీకి త్వరలో రాజీనామా చేస్తానని ప్రకటించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి తదుపరి రాజకీయ అడుగులు ఏ పార్టీ వైపు అనేది రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మిగతా 2లో

- పాకిస్తాన్ రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చిన సంస్థకు మూసీ డీపీఆర్: కేటీఆర్
- అందుకే సభ నుంచి వాకౌట్
- మూసీ ప్రక్షాళనకు కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకే మేం వ్యతిరేకం: కేటీఆర్
- మొయినాబాద్ డ్రగ్స్ కేసుపె బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.
- పైలట్ రోహిత్ రెడ్డి తప్పు చేసినందుకు పార్టీ చర్యలు తీసుకుందన్నారు. ఆయనకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.
- డ్రగ్ టెస్టులను నేను సిద్ధమని చెప్పానని మరి ఏమైందో అని ప్రశ్నించారు.
- మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కాంగ్రెస్‌లో అసంతృప్తి ఉన్నట్లుంది.ఆయన విషయంలో మేం ఎలాంటి చర్చలు చేయలేదన్నారు.

### డ్రగ్ టెస్టుకు నేను సిద్ధమని చెప్పా..

# మరి ఏమైందో

**రాజీనామాకు కట్టుబడి ఉన్నా**

**అధికారులు ఎక్కువ మాట్లాడుతున్నారు**



మొయినాబాద్ డ్రగ్స్ కేసుపె బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పైలట్ రోహిత్ రెడ్డి తప్పు చేసినందుకు పార్టీ చర్యలు తీసుకుందన్నారు. ఆయనకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. డ్రగ్ టెస్టులను నేను సిద్ధమని చెప్పానని మరి ఏమైందో అని ప్రశ్నించారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మిగతా 2లో

### అన్నీ పోను నెలకు

## రూ.70 వేలు సంపాదిస్తున్నారు



- మౌలిక వసతులకు రూ.100 కోట్లు..
- రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాసన మండలి వేదికగా స్పష్టం చేశారు.
- బుధవారం మండలిలో జరిగిన చర్చలో భాగంగా ఆర్టీసీ పురోగతి, మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ఆయన వివరించారు.

రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రవాణా శాఖ మంత్రి మిగతా 2లో

## అమెరికా వదిలి వెళ్తే రూ. 2.40 లక్షల నగదు

అనే వినూత్న పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.దీనికి సంబంధించి మే 9, 2025న అధ్యక్షుడు ట్రంప్ ఒక ప్రత్యేక ప్రకటన పై సంతకం చేశారు. స్వచ్ఛందంగా దేశాన్ని విడిచి వెళ్ళే అక్రమ వలసదారులకు ఆర్థిక సాయం తో పాటు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. తొలుత 1,000 డాలర్లుగా ఉన్న ఈ నగదు ప్రోత్సాహాన్ని, జనవరి 2026 నుంచి ప్రభుత్వం 2,600 డాలర్లకు (సుమారు రూ. 2.15 లక్షల నుంచి రూ. 2.40 లక్షలు) పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వారు 'సీబీపీ హోమ్' (జదీూ ఎశీవవ) అనే మొబైల్ యాప్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను పూర్తి చేసిన వారికి ప్రభుత్వం ఉచితంగా విమాన టిక్కెట్లు అందించడమే కాకుండా, వారు తమ స్వదేశానికి చేరుకున్నట్లు యాప్ ద్వారా ధ్రువీకరణ జరిగిన వెంటనే సదరు నగదు బోనస్‌ను అందజేస్తుంది. ఈ పద్ధతి ద్వారా వచ్చే వారిని అరెస్ట్ చేయకుండా, ఎటువంటి బేడీలు లేకుండా సాధారణ ప్రయాణికుల్లా గౌరవప్రదంగా పంపిస్తామని హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం స్పష్టం చేసింది. అంతేకాకుండా, గతంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు పడే జరిమానాలను కూడా ఈ పథకం కింద ప్రభుత్వం మాఫీ చేస్తుంది.ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక బలమైన ఆర్థిక కారణం ఉంది. ఒక అక్రమ వలసదారుడిని బలవంతంగా డిపోర్ట్ చేయడానికి ప్రభుత్వానికి సుమారు 18,245 డాలర్ల ఖర్చవుతుండగా, ఈ ఎగ్జిట్ బోనస్ పథకం ద్వారా కేవలం 5,100 డాలర్లతోనే పంపే అవకాశం ఉందని అధికారులు లెక్కలు వేశారు. దీనివల్ల ఒక్కో వ్యక్తిపై సుమారు 13,000 డాలర్ల మేర అమెరికా పన్ను చెల్లింపుదారుల సొమ్ము ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఈ పథకం ద్వారా లక్షలాది మంది స్వచ్ఛందంగా తమ దేశాలకు వెళ్ళిపోవడానికి దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

### హార్ముజ్ వద్ద అమెరికా భయానక దాడులు.. ఇరాన్‌కు భారీ నష్టం?

చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ కీలక జలమార్గం సమీపంలోని ఇరాన్ క్షిపణి స్థావరాలపై అమెరికా సైన్యం దాడులు చేసింది.అమెరికా సైన్యం తాజాగా హార్ముజ్ జలసంధి వద్ద ఉన్న ఇరాన్ క్షిపణి స్థావరాలపై అత్యంత శక్తివంతమైన బాంబులతో దాడి చేసింది. జలసంధి సమీపంలోని ఇరాన్ తీరప్రాంతంలో పటిష్టంగా ఉన్న ఇరాన్ క్షిపణి స్థావరాలపై పలు 5,000-పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబులను ప్రయోగించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లోని ఇరాన్ నౌకా విధ్వంసక క్రూయిజ్ క్షిపణులు జలసంధిలో అంతర్జాతీయ నౌకాయానానికి ముప్పుగా పరిణమించాయి అని చెప్పుకొచ్చింది.అమెరికా, ఇజ్రాయెల్ తమ దేశంపై చేస్తున్న యుద్ధానికి ప్రతీకారంగా, ప్రపంచ చమురులో ఐదో వంతు ప్రవహించే హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన తర్వాత ఈ బాంబు దాడి జరిగింది. ఈ దిగ్బంధనం సముద్ర రవాణాను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలకు కారణమైన విషయం తెలిసిందే. అయితే, జలసంధిపై ఇరాన్ ఇప్పటికే ఒక ప్రకటన కూడా చేసింది. యుద్ధంలో పాల్గొనని దేశాలకు చమురు సరఫరా చేసే నౌకలకు అనుమతిస్తున్నట్టు తెలిపింది.2022లో ఎయిర్ ఫోర్స్ టైమ్స్ నివేదిక ప్రకారం, బంకర్ బస్టర్ అని పిలవబడే ఈ బాంబుల ఖరీదు సుమారు వి288,000. అయినప్పటికీ, గత సంవత్సరం ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా వేసిన 30,000 పౌండ్ల (13,600 కిలోల) బాంబుల కంటే ఇవి తక్కువ శక్తివంతమైనవి. ఇవి సాధారణ బాంబులతో ధ్వంసం చేయలేని భూగర్భ బంకర్లు, కాంక్రీట్ కట్టడాలు వంటి గట్టి నిర్మాణాలను ఛేదించడానికి ఉపయోగిస్తారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణం

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

## ప్రజాపోరాటాలు విజయం సాధిస్తాయని దీని ద్వారా నిరూపితమైంది

ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డా.విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఇండ్లు కూల్చేసిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని ప్రకటించింది.. ప్రజా పోరాటాలు తప్పక విజయం సాధిస్తాయనే విషయం నిరూపితమైంది.750 మంది ఇండ్లు కూల్చివేసి కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడంతో మిగతా బాధితుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తమకు అన్యాయం జరిగిందనే భావన వారిలో నెలకొన్నది. పట్టాల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ప్రతి బాధితుడికి న్యాయం జరగాలనే లక్ష్యంగా వెలుగుమట్ల బాధితుల కోసం నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశాము. రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలోని నిజ నిర్ధారణ కమిటీలో ఆర్మీ మాజీ అధికారి, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు భాగస్వాములు కావడం సంతోషంగా ఉంది. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ కమిటీ ప్రభుత్వం వెంటబడుతుంది. నిజ నిర్ధారణ కమిటీకి ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు సంపూర్ణంగా సహకరించాలని డిమాండ్ చేస్తున్నా' అని కవిత కోరారు.ప్రజాపోరాటాలు విజయం సాధిస్తాయని ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ఘటన ద్వారా నిరూపితమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. వెలుగుమట్లలో 750 మంది పేదల ఇళ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని పేర్కొన్నారు.ఇళ్లు కోల్పోయిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రజా పోరాటాలు తప్పక విజయం సాధిస్తాయనే విషయం స్పష్టమైందని పేర్కొన్నారు. 750 మంది ఇళ్లు కూల్చివేసి కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడంతో మిగతా బాధితుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మిగిలిన వారిలో తమకు అన్యాయం జరిగిందనే భావన నెలకొందని అన్నారు.పట్టాల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ప్రతి బాధితుడికి న్యాయం జరగాలనే లక్ష్యంగా వెలుగుమట్ల బాధితుల కోసం తాము నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు.

## బీజేపీలోకి ఆహ్వానిద్దామా?

ఈ నేపథ్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్.. జీవన్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ప్రపోజల్‌ను రాష్ట్ర నాయకత్వం ముందు ఉంచినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జగిత్యాల కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎపిసోడ్ మొదలైనప్పటి నుంచి అర్వింద్ పలు సందర్భాల్లో జీవన్ రెడ్డికి అనుకూలంగా మాట్లాడడం ఇందుకు మరింత బలాన్ని చేకూర్చుతుంది. కాంగ్రెస్‌పై అసంతృప్తితో రగులుతున్న జీవన్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానించే అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావులతో అర్వింద్ చర్చించినట్టు సమాచారం. జీవన్ రెడ్డి నిజంగానే జాతీయ పార్టీ అయిన బీజేపీ వైపు మొగ్గు చూపుతారా లేక మరో పార్టీలో చేరతారా? అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్లిపోవాలని తాను కోరుకోవడం లేదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేసిన కామెంట్స్‌పై జీవన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రస్తుత సమస్యకు కారణమని ఆరోపించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉన్నాడో ముందు తెలుసుకోవాలని ఆ తర్వాత కలిసి పని చేయడం గురించి ఆలోచిద్దామని అన్నారు. అసలు తాను పార్టీని వీడాలనుకోవడానికి మూల కారణం ఎమ్మెల్యేనేనని, నాలుగు దశాబ్దాల అనుబంధం ఉన్న పార్టీని ఎవరు వదులుకోవాలని కోరుకోరని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పీకర్ తేల్చారని అలాంటప్పుడు తనతో కలిసి ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు.అలాగే కలిసి పనిచేయడం అంటే పార్టీ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం కాదని జీవన్ రెడ్డి హితవు పలికారు. కలిసి పని చేస్తున్నాననే నెపంతో పార్టీ నామినేటెడ్ పోస్టుల్లో జోక్యం చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

## అన్నీ పోను నెలకు రూ.70 వేలు సంపాదిస్తున్నారు

పొన్నం ప్రభాకర్ శాసన మండలి వేదికగా స్పష్టం చేశారు.బుధవారం మండలిలో జరిగిన చర్చలో భాగంగా ఆర్టీసీ పురోగతి, మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ఆయన వివరించారు. రాష్ట్రంలో రవాణా రంగాన్ని మహిళా సాధికారతతో ముడిపెట్టామని మంత్రి తెలిపారు. "సుమారు 600 బస్సులకు మహిళలనే యజమానులను చేశాం. ఈ వినూత్న పథకం ద్వారా మహిళలు కేవలం ప్రయాణికులే కాదు, వ్యాపారవేత్తలుగా మారుతున్నారు. బ్యాంక్ ఈఎంఐలు చెల్లించిన తర్వాత కూడా ఒక్కో మహిళా యజమానికి నెలకు రూ.70 వేల నికర ఆదాయం మిగులుతోంది" అని పొన్నం వివరించారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని, దీనికి తోడు ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బస్ స్టేషన్లలో రూ.100 కోట్లతో మౌలిక వసతులు కల్పించినట్లు వెల్లడించారు. అలాగే, ప్రజా రవాణాను మరింత చేరువ చేసేందుకు ఏటూరునాగారం, పెద్దపల్లి జిల్లాల్లో కొత్తగా బస్ డిపోలను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని మంత్రి తెలిపారు. విధి నిర్వహణలో ఉండి కార్మికులు మరణిస్తే, వారి కుటుంబాలకు రూ.1 కోటి భీమా అందేలా ప్రత్యేక ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇది కార్మికుల కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## "తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం.

ఎన్నికలు జరిగే సూచనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి అత్యంత కఠినంగా స్పందించారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ఇప్పటికే 9 మంది అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. "ఈ కేసులో ఏలూరు ఎంపీ (పుట్టా మహేష్ కుమార్) పట్టుబడ్డారు. ఆయన స్టేషన్ బెయిల్ మీద బయట తిరుగుతున్నారు. ఇందులో మా ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదు, చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని స్పష్టం చేశారు."తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. డ్రగ్స్ విషయంలో ఎంతటి వారైనా సరే, ఉక్కుపాదంతో అణిచివేస్తాం. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలోని లోపాలను సరిదిద్దుతూ, వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు.మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ కేసులో అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రిగా తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశామని అన్నారు. ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రాబోవని జోస్యం చెప్పారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందుగానే వస్తే సంతోషిస్తామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకుముందు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి ఆయన అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు పరిచయం చేశారు.మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో ఎంపీ పుట్టా మహేశ్‌కి స్టేషన్ బెయిల్ వ్యవహారంలో తమ ప్రమేయం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రగ్స్ కేసు త్వరితగతిన విచారించడానికే ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. 2028లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగవన్నారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ఆయన జోస్యం చెప్పారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందే వస్తే తనకూ సంతోషమేనని పేర్కొన్నారు.అంతకముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభకు ఇటీవల ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని వారికి పరిచయం చేశారు. ఈ పర్యటనలో రేవంత్‌తో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని సీఎం స్పష్టం చేశారు.కాగా.. ఆస్పత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు గ్యాస్ సరఫరా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తక్షణమే ప్రజలకు గ్యాస్ అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్లు అర్హులైన వారికి చేరేలా చూడాలని, ఇందులో ఎలాంటి డైవర్షన్లు ఉండకూడదని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ లభ్యత కూడా పెరిగేలా చూడాలన్నారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలన్నారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీలోని కేజీ బేసిన్ సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సీఎన్జీ, పీఎన్జీల వినియోగం గరిష్ఠంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.రాష్ట్రంలోని దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకను ప్రకటించింది. వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం మంగళగిరిలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. గతేడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పుడు నెరవేరుస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు.ఈ పథకం ద్వారా 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. వారితో పాటు ప్రయాణించే సహాయకులకు టిక్కెట్‌లో 50 శాతం రాయితీ లభిస్తుంది. గతంలో పరిమిత వర్గాలకే వర్తించిన ఈ సౌకర్యాన్ని ఇప్పుడు 4 నుంచి 21 కేటగిరీల దివ్యాంగులకు విస్తరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులు, వారి సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లను ఆర్టీసీకి చెల్లించనుంది. మహిళల కోసం ఉద్దేశించిన 'స్త్రీ శక్తి' బస్సుల్లో కూడా దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.మంగళగిరిలో పథకాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్ తదితరులు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణిస్తారు. ప్రయాణం ముగిశాక ముఖ్యమంత్రి వారి కోసం ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేయనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ స్థానిక ఎమ్మెల్యేలు 'దివ్యాంగ శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వారు కూడా దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో కలిసి భోజనం చేస్తారు.ఇప్పటికే ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం కోసం రూ. 1,826 కోట్లకు పైగా ఖర్చును భరిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' ద్వారా మరో కీలక వర్గానికి భరోసా కల్పిస్తోంది.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుక ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి బుధవారం అమరావతిలో శ్రీకారం చుడతారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దివ్యాంగ శక్తిని ప్రారంభించనున్నాను.

## డ్రగ్ టెస్టుకు నేను సిద్ధమని చెప్పా.. మరి ఏమైందో

మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కాంగ్రెస్‌లో అసంతృప్తి ఉన్నట్లుంది.ఆయన విషయంలో మేం ఎలాంటి చర్చలు చేయలేదన్నారు. ఎప్పుడు, ఎక్కడికి రావాలో కేసీఆర్ కు తెలుసని మమ్మల్నే తట్టుకోవట్లేదు.. ఇక వారికి కేసీఆర్ ఎందుకు అన్నారు.రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు భట్టి విక్రమార్క చెప్పారు. వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు ఉత్తర్వు చూపిస్తే రాజీనామా చేస్తానన్నాను. అందుకు నేను రాజీనామా చేయాలని సీతక్క అంటున్నారు. కానీ సీతక్క మాటల్లో అర్థం లేదన్నారు. సభను తప్పుదోవ పట్టించిన భట్టి రాజీనామా చేయాలా లేక నేను చేయాలా అని ప్రశ్నించారు. ఉత్తర్వులు చూపిస్తే రాజీనామాకు సిద్ధమన్న మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. మూసీ, హ్యామ్ రోడ్లలో అవినీతిపై మా ప్రభుత్వం వచ్చాక విచారణ చేపడతామన్నారు. పార్టీ మారి.. ఆ పార్టీ తరఫున పోటీ చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నిషేధిత భూములపై మంత్రి పొంగులేటి ఎందుకు నోరు మెదపట్లేదని నిలదీశారు. కోటి ఎకరాలు నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయి.మూసీ డీపీఆర్ విషయంలో మొత్తం ప్లేట్ మార్చారు. మంత్రుల కంటే అధికారులు ఎక్కువ మాట్లాడుతున్నారు. ఆరునూరైనా మూసీ ప్రాజెక్టు చేపడతామని అధికారి ఎలా చెబుతారు? అని ప్రశ్నించారు. మూసీ డీపీఆర్ ఉంటే సభలో ప్రవేశపెట్టాలని డీపీఆర్ ప్రవేశపెట్టకపోతే శ్రీధర్ బాబు సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రభుత్వం నడుపుతున్న వారు మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని ప్రణాళిక, డబ్బు లేకుండానే ఇండ్లు కూల్చేస్తున్నారని విమర్శించారు.మూసీ ప్రక్షాళనపై ప్రభుత్వం చెబుతున్నదొక్కటి చేస్తున్నది మరొకటని బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.మూసీ డీపీఆర్ తయారు చేసేందుకే 18 నెల పడుతుందని జనవరిలో మంత్రి చెప్పారని ఇప్పుడేమో డీపీఆర్ పూర్తయిందని అంటున్నారన్నారు. 18 నెలలు పడుతుందని చెప్పి రెండు నెలల్లోనే పూర్తి చేశారా అని నిలదీశారు. ఇవాళ మూసీ డీపీఆర్?పై శాసనసభలో చర్చ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. ఒక వేళ డీపీఆర్ పూర్తయి ఉంటే సభ ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. డీపీఆర్ మాకు ఇంతవరకు అందలేదని ఏడీపీ బెబుతోందని, డీపీఆర్ తయారుకాకుండా తయారైందని చెప్పి సభను ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. మూసీ డీపీఆర్ బాధ్యతలను మెయిన్ హార్ట్ సంస్థకు అప్పగించారు. కానీ ఈ సంస్థపై పాకిస్థాన్ ప్రభుత్వం రెడ్ కార్నర్ నోటీసులు పెట్టిందన్నారు.మూసీలో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి మేము తీవ్రంగా వ్యతిరేకం అని అందుకే ఈరోజు సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్ని ఇళ్లు కూలగొడుతున్నారు అనేది కూడా ఈ ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీకి డీపీఆర్ లేదని అంటున్నాడు. ప్రభుత్వం ఫైవ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్ వద్దు, బాధితులతోనే ప్రజలతోనే పెట్టాలని మేము డిమాండ్ చేశాము. అందుకే ప్రభుత్వ పవర్ పాయింట్ ప్రజెంటేషన్?కు మేము హాజరు కాలేదన్నారు. మూసీని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీనే అని ధ్వజమెత్తారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్?కు నోటీసులు ఇచ్చారని 14,00 ఇళ్లు కూల్చివేస్తామని చెప్పి 10,000 ఇళ్లకు పైగా సంబంధించి నోటీసులు ఇచ్చారన్నారు. ఖమ్మం జిల్లాలో, సొంత జిల్లాలో ఇళ్లు కూలగొడితే ఉప ముఖ్యమంత్రికి కనీసం సమాచారం లేదని విమర్శించారు. ఏడిబి లోన్ లేదన్నారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు, ప్రణాళిక లేదని ఆరోపించారు.దమూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రోజు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అసెంబ్లీలో మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక అంశాలపై కేటీఆర్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీశారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు.

## రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలి

ఈ మార్పును ఒక పరివర్తన కాలంగా ఆయన అభివర్ణించారు. మరోవైపు దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభంపై రాజ్యసభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వివరణ ఇచ్చారు.భారత్ వినియోగించే ఎల్పీజీలో సుమారు 65 శాతం దిగుమతి చేసుకుంటున్నామని, అందులో 90 శాతం 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' మార్గం గుండానే వస్తుందని వెల్లడించారు. అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, దేశంలో గ్యాస్ సరఫరా నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. అయినప్పటికీ, గ్యాస్ ధరలు, కొరతపై విపక్షాలు తమ నిరసనను కొనసాగిస్తూనే ఉన్నాయి.ఢిల్లీలో పెరుగుతున్న మిస్సింగ్ కేసుల (ముఖ్యంగా మహిళలు, పిల్లలు)పై పార్లమెంటరీ హోం వ్యవహారాల కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై ప్రముఖ విశ్వవిద్యాలయాలతో కలిసి సామాజిక అధ్యయనం చేయాలని ఢిల్లీ పోలీసులకు సిఫార్సు చేసింది. శాంతిభద్రతల పరిరక్షణకు, సమర్థవంతమైన ట్రాకింగ్ మెకానిజం కోసం ఈ అధ్యయనం తోడ్పడుతుందని కమిటీ తన నివేదికలో పేర్కొంది.అసోం కాంగ్రెస్ ఎంపీ ప్రద్యుత్ బోర్డోలోయ్ రాజీనామా అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. దీనిపై ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ స్పందిస్తూ.. రాజీనామాపై కొంత గందరగోళం నెలకొందని, అయితే ఆయన రాజీనామా చేయలేదని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు తెలిపినట్లు పేర్కొన్నారు. అంతర్గత విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం లోక్‌సభలో బడ్జెట్ పద్దులపై చర్చ కొనసాగుతుండగా, రాజ్యసభలో వివిధ కమిటీల నివేదికల సమర్పణ ప్రక్రియ సాగుతోంది.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు. ఇవాళ ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. రాజ్యసభలో సీనియర్ సభ్యులుగా ఉన్న మాజీ ప్రధాని దేవగౌడ, ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, ఎన్సీపీ నేత శరద్ పవార్‌పై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. ఆ ముగ్గురూ రాజకీయాల్లో మహాయోధులన్నారు. పార్లమెంట్ కోసం వారి సగం కన్నా ఎక్కువ జీవితాన్ని అంకితం చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వారు సభలకు హాజరవుతున్న తీరు, వారిలో అంకితభావం అసాధారణమైందన్నారు. కొత్తగా ఎంపికైన ఎంపీలు వారి నుంచి స్ఫూర్తి పొందాలని ప్రధాని ఆశించారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు.

## మమ్ముల్ని ప్రేమించారు.. మోదీని పెళ్లి చేసుకున్నారు

జరిగిన అంశాలను ప్రస్తావించారు. తన రాజకీయ జర్నీ గురించి కొంత వివరించారు. ప్రస్తుత కాలపరిమితి ముగియడంతో.. మాజీ ప్రధాని దేవగౌడ, ఎన్సీపీ నేత శరద్ పవార్ కూడా వీడ్కోలు తీసుకుంటున్నారు. అయితే ఖర్గే తన ప్రసంగంలో దేవగౌడతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. దేవగౌడ గతంలో దేశ ప్రధానిగా చేశారని, ఎన్నో కీలక పదవుల్లో బాధ్యతలు నిర్వర్తించారని, ఆయన గత 54 ఏళ్లుగా తనకు పరిచయం ఉందని, ఆయనతో కలిసి పనిచేసినట్లు ఖర్గే తెలిపారు. అయితే ఏం జరిగిందో ఏం తెలియదు కానీ, తమతో డేటింగ్ చేసి, తమను ప్రేమించిన అతను.. ప్రధాని మోదీని పెళ్లి చేసుకున్నారని అన్నారు. దీంతో సభలోని సభ్యులందరూ నవ్వేశారు. అక్కడే ఉన్న ప్రధాని మోదీ కూడా నవ్వు ఆపుకోలేకపోయారు.1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఓ ఏడాది కాలం పాటు ప్రధానిగా దేవగౌడ చేశారు. యూనైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీఎస్, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. ఆ ఫైట్‌లో ఆ కూటమి గెలిచింది. హెచ్‌డీ కుమారస్వామి సీఎం అయ్యారు. కానీ 2019లో ఆ ప్రభుత్వం కూలింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ జతకట్టిన విషయం తెలిసిందే. ఖర్గే తన ప్రసంగంలో మాట్లాడుతూ.. శరద్ పవార్, తిరుచ్చి శివతోనూ తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు చెప్పారు. అయితే ఆ ఇద్దరీ మళ్లీ రాజ్యసభలోకి ఎంటర్‌కానున్నారు. కేంద్ర మంత్రి అత్వాలే గురించి ప్రస్తావిస్తూ.. ఆయన తన పద్యంలోని ప్రధాని మోదీని మెచ్చుకుంటారని, ఇక ఆయనకు మరో పద్యం రాదు అని అన్నారు. దీంతో సభ్యులు నవ్వుకున్నారు.రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు.దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది.కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసుకున్నారు.

## బీజేపీ కార్యకర్తలపై వరుస దాడులు జరుగుతున్నాయి

బాధాకరం. స్కూలు పిల్లలకు కూడా డ్రగ్స్ సరఫరా అవుతోంది. డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో సిట్ వల్ల ఒరిగేదేమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో జరిగిందో ఇక్కడా అదే జరుగుతుంది. సిట్‌తో జరిగేదేమీ ఉండదు. డ్రగ్స్, ల్యాండ్, లిక్కర్ దందాలన్నీ కాంగ్రెస్ కనుసన్నల్లో సాగుతోందిఆర్ఎస్ఎస్ ని నిషేధించాలని కాంగ్రెస్ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. భారత నిఘా విభాగం 'రా'ను కూడా నిషేధించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. చందూరులో కాంగ్రెస్ దుండగులు బీజేపీ కార్యకర్తలపై హత్యాయత్నం చేశారు. ఆస్పత్రిలో చికిత్స అందించకుండా కాంగ్రెస్ నేతలు ఒత్తిడి తీసుకొచ్చారు. తెలంగాణలో దారుణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. నల్లగొండలో ప్రజాస్వామ్యం లేదు. రాచరిక పాలన కొనసాగుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిపై పోలీసులు చేయి చేసుకున్నారు.పెద్దపల్లి, మంచిర్యాలలో పోలీసుల బలంతో బీజేపీని అణిచివేసే ప్రయత్నం జరుగుతోంది. బీజేపీ కార్యకర్తలపై హత్యా యత్నం చేస్తే ఓ చిన్న కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ నాయకులు స్వార్థం కోసమే పోలీస్ వ్యవస్థను వాడుకుంటున్నారు. తెలంగాణలో గూండా రాజ్యం నడుస్తోంది. బీజేపీ కార్యకర్తలపై దాడి చేస్తే తిరగబడతాం అని హెచ్చరించారు. అలాగే, తెలంగాణలో కరెంట్ కోతలు విపరీతంగా ఉన్నాయి. కరెంట్ సరఫరా పూర్తి స్థాయిలో కొనసాగించాలి. పంటలు కూడా ఎండిపోతున్నాయి అని వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రధాని మోడీ సుపరిపాలన, అభివృద్ధి పట్ల ఆకర్షితులై తెలంగాణలో బీజేపీలోకి చేరికలు భారీ ఎత్తున కొనసాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యాలయంలో ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాలకు చెందిన పలువురు ప్రజాసంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరగా వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజ్యసభ ఎన్నికల్లో తమ పార్టీ అద్భుత విజయం సాధించిందని, గతంలో 12 స్థానాలు ఉంటే, ఇప్పుడు 22 సీట్లను గెలుచుకోవడం పెరుగుతున్న ప్రజాదరణకు నిదర్శనమన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ రాజ్యసభకు ఎన్నిక కావడం గర్వంగా ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ ను బ్యాన్ చేయాలనే కాంగ్రెస్ డిమాండ్ విడ్డూరంగా ఉందని, అమెరికాకు చెందిన ఒక పక్షపాత సంస్థ రిపోర్టును పట్టుకుని కాంగ్రెస్ మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సంస్థ మన దేశ గూఢచారి సంస్థ 'రా' ను కూడా బ్యాన్ చేయాలని సిఫారసు చేసిందని, ఆర్ఎస్ఎస్ ని బ్యాన్ చేయాలంటున్న కాంగ్రెస్ పార్టీ మన దేశ రక్షణ సంస్థ అయిన 'రా' ని కూడా రద్దు చేయమంటుందో జవాబు చెప్పాలని డిమాండ్? చేశారు.లష్కరే తోయిబా కంటే హిందూ గ్రూపులే ప్రమాదకరమని ఆ రిపోర్ట్ చెబితే, కాంగ్రెస్ దాన్ని సమర్థిస్తుందని, అంటే కాంగ్రెస్ లష్కరే తోయిబాకు సపోర్ట్ చేస్తున్నట్లు ఉందని తల తోక లేని మాటలు కాంగ్రెస్ ?మాట్లాడుతుందని మండిపడ్డారు. వందేమాతరాన్ని అవమానిస్తుంటే కాంగ్రెస్ మౌనం ఎందుకు వహిస్తుందని ప్రశ్నించారు. గీతాలాపన చేస్తుంటే మజ్లిస్? ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.. దీనిపై కాంగ్రెస్ ఎందుకు స్పందించలేదని ఫైర్ అయ్యారు. వందేమాతరం అనేది దేశ స్వాతంత్ర పోరాట ఊపిరి దానిని అవమానిస్తే కాంగ్రెస్‌కు నోరు రాదా? అని నిలదీశారు.

# మేనిఫెస్టో హామీలు వెంటనే అమలు చేయాలి

## లక్ష సంతకాల సేకరణకు శ్రీకారం

మంచిర్యాల,**మార్చి 18 (నిజం న్యూస్):** ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన బీసీ అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో లక్ష సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి బుధవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ముల్కల అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు బీసీల అభ్యున్నతికి అనేక హామీలు ఇచ్చిందని,కానీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా వాటిలో ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రధాన హామీలు ఇవే అని గుర్తు చేశారు: మొదటి అసెంబ్లీ సమావేశంలోనే చట్టబద్ధతతో మహాత్మా జ్యోతిబా పూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్, మెయింటెనెన్స్ పనుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని పేర్కొన్నారు.బీసీ విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఎలాంటి పూచీకత్తులు లేకుండా రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని




ప్రకటించారు.బీసీ ఫెడరేషన్లు,కార్పొరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికలు నిర్వహించి,రూ.10 లక్షల ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీ గ్రూపులుగా వర్గీకరిస్తామని హామీ ఇచ్చారు.అన్ని జిల్లా కేంద్రాల్లో రూ.50 కోట్లతో బీసీ భవనాలు నిర్మించి,అందులో లైబ్రరీ,కన్వెన్షన్ హాల్,స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ బీసీల అభివృద్ధికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు.జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని మేనిఫెస్టోలో చేర్చారు.కానీ ఈ హామీలు అమలులోకి రాకపోవడం బీసీ వర్గాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని నాయకులు విమర్శించారు.ఎన్నికల సమయంలో బీసీల ఓట్లు దండుకోవడానికే ఈ హామీలు ఇచ్చినట్టుగా కనిపిస్తోందని మండిపడ్డారు.బీసీ హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని,లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని సాధించుకునే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య,శాఖపూరి భీమ్సేన్,వేముల అశోక్,కీర్తి రవి,రామగిరి రాజన్నచారి,ధర్మాజీ సాయి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రమాదకరంగా మారిన రహదారి

## చిరుజల్లులకే చిత్తడిమయం

జైపూర్,**మార్చి 18 (నిజం న్యూస్):** జైపూర్ మండలం లోని రసూల్‌పల్లి -- ఆదిల్ పేట రహదారి నిన్న కురిసిన తేలికపాటి వర్షానికే పూర్తిగా బురదమాయమైపోయి ప్రమాదకరంగా మారింది.రహదారి అంతా చిత్తడిగా మారి,తీవ్రంగా జారి పోతు ఉండడంతో ప్రయాణికులు,వాహనదారులు,స్థానిక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ రహదారిపై నిత్యం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,ఉద్యోగాలకు వెళ్లే వారు,పొలం పనులకు వెళ్లే రైతులు,వ్యాపారస్థులు,అత్యవసర అవసరాల కోసం ప్రయాణించే ప్రజలు అవస్థలు పడుతున్నారు.రాత్రి పూట ప్రయాణం చేసేవాళ్ళు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్లే పరిస్థితి నెలకొంది.ప్రమాదాలు జరిగి గాయాలపలైన సంఘటనలు పరిపాటి గా మారాయి.చిన్నపాటి వర్షానికే రోడ్డు ఈ దుస్థితికి చేరుకోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోడ్లు అంతటా గుంతలతో,నీరు నిండిపోయి మడుగు లను తలపిస్తున్నాయ్.ముఖ్యంగా బురద కారణంగా వాహనాలు జారిపడే ప్రమాదం ఉండటంతో పాటు,రాకపోకలు కూడా మందగిస్తున్నాయి.దీంతో ప్రజలు గమ్యస్థానాలకు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వాలు మారుతున్న,అధికార యంత్రాంగం మారుతున్న,ప్రజా ప్రతినిధులు మారుతున్న కానీ ఈ రహదారి దుస్థితి మాత్రం మారట్లేదు.మట్టి తో గుంతలు పూడుస్తూ తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేతున్నారే తప్ప,పూర్తి స్థాయిలో రహదారి నిర్మాణం చేపట్టిన పాపానా పోవట్లేదని,సంవత్సరాల తరబడిఅధికారుల దృష్టి కి తీసుకువెళ్లిన,నాయకులతో మోరపెట్టుకుట్టున,ఎన్నో పత్రిక ప్రకటనలు,ఛానల్ లో రోడ్డు పరిస్థితి ని వీడియో ద్వారా చూపించిన కూడా ఒక్కరైనా పట్టించుకున్న నాథుడే కరువయ్యారని,ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,రహదారిని పరిశీలించి,నూతన రహదారి నిర్మాణం పనులు చేపట్టాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శాశ్వత పరిష్కారం చూపించాలని, లేకపోతే రహదారిని స్థంభింపచేసి నిరసన తెలుపుతామని ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు..



# భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ గారికి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.





**మార్చి 18 (నిజం న్యూస్):** బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు గారి అధ్యక్షతన ఈరోజు ఆర్మూర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది మరియు వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, రైతు నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పోల్కం వేణు, పట్టణ అధ్యక్షులు మందుల బాలు మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం మరియు తులం బంగారం వంటి అనేక హామీలు ఇప్పటివరకు అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలను ఈ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నిరాశ వ్యక్తం చేసింది మోసపూరిత హామీలకు గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అలాగే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏ ఒక్క మంత్రులు పట్టించుకోవడంలేదని కేవలం వారి పనులు చక్కబెట్టుకోవడం కోసమే మంత్రి పదవిలో ఉన్నారని ఆరోపించడం జరిగింది. ఆర్మూర్ ప్రాంతంలో అనేక సమస్యలు ఉంటే వాటిని గౌరవ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గారు పదే పదే మంత్రులకు విన్నవించుకుంటున్న వారు పట్టించుకున్న పాపాన పోలేదు కాబట్టి వెంటనే ఈ ప్రభుత్వం గద్దిన దిగాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజా పాలన పేరుతో అనేక దరఖాస్తులు తీసుకుందని ఆ దరఖాస్తులను ఏది కూడా అమలు పరచలేదని వాటిని వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి కూడా భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పాన్ శీను, అరుణ్, బొట్టు రాజు, ప్రధాన కార్యదర్శి గుగులోత్ తిరుపతి నాయక్, ఉపాధ్యక్షులు చిన్ రెడ్డి, దొండి జుగ్గే శ్రీధర్, కార్యదర్శి ప్రసన్న గౌడ్, ఎం జె రమేష్, సంబడి కుమార్, చిట్టి బాజన్న, యాల రాజ్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు ఉదయ్ గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మిరియాల్కర్ కిరణ్, గిరిజన మోర్చా అధ్యక్షులు పవన్ రాజ్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ జాకీర్, బీజేవైఎం నాయకులు పెద్దోళ్ల భరత్, మధు, మనీ, మైనారిటీ నాయకులు ఆదిల్, పుట్టు మురళి, రేగొల్ల శ్రీనివాస్, రాజు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# వ్యవసాయ కార్మిక సమస్యలు పరిష్కరించుకోవడం కొరకు,,ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభలు

## అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐకెఎంఎస్) మహాసభల ఆహ్వాన సంఘం కోశాధికారి బి. దేవారం, కిషన్ లు స్పష్టికరణలి

**మార్చి 18 (నిజం న్యూస్):** వ్యవసాయ కార్మికుల ఉద్యమం(ఉధృతి) బలోపేతం కోసమే ఏఐపికెఎంఎస్ రాష్ట్ర మహాసభలు కామారెడ్డి లో మార్చ్ 24,25 తేదీలల్లో నిర్వహిస్తున్నట్టు -.అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఆహ్వాన సంఘం కోశాధికారి బి.దేవారం, తెలిపారు. ఆర్మూర్ మండల కేంద్రంలో సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథా కుమార్ నారాయణ భవన్ ముందు (ఏఐపికెఎంఎస్) రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆహ్వాన సంఘం కోశాధికారి బి.దేవారం, ఆహ్వాన సంఘం సభ్యులు, యు.రాజన్నలు మాట్లాడుతూ: వ్యవసాయ కూలీలు, కార్మికులు అంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్నచూపు ఉంది అని, పూర్తిగా వ్యవసాయ కూలీలను విస్మరిస్తున్నాయి అన్నారు. వ్యవసాయ రంగం లో యాంత్రికరణ వల్ల కూలీలకు పని దొరకక పస్తులు ఉంటు అన్నామో రామ చంద్ర అంటు ఎదిరి చూస్తున్నారు అన్నారు. ప్రధాని మోడీ కూలీల పొట్ట కొట్టడానికె ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసారని, కూలీలు అంటేనే ప్రధాని మోడీకి చిన్నచూపు చూస్తూన్నారని అన్నారు. వికసిత్ భరత్ అంటున్నా ప్రధాని మోడీ వ్యవసాయ కూలీలకోసం ఏ ఒక్క పథకం చెపట్టిన దాకాల లేదు అన్నారు. తమ హక్కుల కోసం కూలీలు వీధుల్లోకి వచ్చి కొట్లాడాలని ఆయన పిలుపు ను ఇచ్చారు. కామారెడ్డి లో (ఏఐపికెఎంఎస్) రాష్ట్ర మహాసభ: వ్యవసాయ కూలీలే కీలకంగా పని చేస్తున్న అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికెఎంఎస్) తన తెలంగాణ రాష్ట్ర తొలి మహాసభలను మార్చ్ 24, 25 తేదిలల్లో నిర్వహించుకుంటున్నదని ఆయన తెలిపారు. ఇట్టి మహాసభలను 24నాడు కామారెడ్డి లోని వీక్లీ మార్కెట్ లో జరిగే బహిరంగ సభలో ఇల్లందు లో 5సార్లు ఎం.ఎల్.ఏ. గా గెలిచినా మాజీ ఎం.ఎల్.ఏ గుమ్మడి నర్సయ్య ముఖ్యఅతిథి గా హాజరై ప్రారంభిస్తారన్నారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు, నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి ప్రభాకర్ లు ప్రసంగిస్తారు. అని అన్నారు. రెండవ రోజు 25న, ప్రతినిధుల సభ మున్నూరు కాపు సంఘం కళ్యణమండపం లో జరగనున్నదని, ఇట్టి ప్రతినిధులసభను ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు




డి పాపారావు ప్రారంభిస్తారు అన్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి విజయరామరాజు, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామచందర్ లు ప్రసంగిస్తరన్నారు అన్నారు. మహాసభ లలో జరిగిన కార్యక్రమాల రిపోర్ట్స్ పై రివ్యూ, భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించడం, నూతన కార్యవర్గం ఎంపిక ఉంటుంది అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి బి. కిషన్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ఏపీ గంగారం, ఏరియా నాయకులు పోచన్న, అంకాపూర్ గంగారం, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు,

# ఒకరిని పరామర్శించిన బిసి నాయకులు...

## ఎస్సైను ,సన్మానించి అభినందించిన బీసీ రాష్ట్ర నాయకులు...



బాల్కొండ మండల **మార్చి 18 (నిజం న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం శెట్టిపల్లి గ్రామానికి చెందిన గురిజాల లింబాద్రి నిర్మల్ జిల్లా కేంద్రంలో గల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా, విధులు నిర్వహిస్తున్న గురిజాల లింబాద్రిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ఎస్సై,కి పూలమాలలు అందించి, శాల్వా కప్పి సన్మానించి అభినందించారు. బీసీకి చెందిన ఎస్.ఐ. తమ నియోజకవర్గానికి చెందిన అధికారి కావడం వల్ల సన్మానించడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా నిజామాబాద్ జిల్లా బాల్కొండ మెండోరా కాంపౌండర్ గా విధులు నిర్వహిస్తున్న ఆడెపు రమేష్, తోటి ఆస్పత్రి వైద్య సిబ్బందిలో సిబ్బందితోపాటు ప్రజా పాలన, ప్రణాళికలో భాగంగా ముళ్ళ పొదలను, చెత్త చెదారం తొలగించే కార్యక్రమంలో కాలికి గాయం కావడం జరిగింది. గాయపడ్డ కాంపౌండర్ ఆడెపు రమేష్ ను చికిత్స నిమిత్తం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆడెపు రమేష్ ను పరామర్శించి, పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో గల వైద్యులతో మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను కోరారు.

# మన నాగేంద్రనగర్ గ్రామ అభివృద్ధికొరకై మరో ముఖ్యమైన అడుగు... ??

**మార్చి 18 (నిజం న్యూస్):** బాల్కొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అందులో మన నాగేంద్రనగర్ గ్రామానికి 10.00.000 ( పది లక్షలలు ) నిధులు మంజూరు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారికి, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి సీతక్క గారికి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. ౧ ఈ నిధుల సాధనలో విశేష కృషి చేసిన టీజీఎంటిసి చైర్మన్ శ్రీ అనిల్ ఈరవత్రి అన్న గారికి, తెలంగాణ కోఆపరేటివ్ సొసైటీ యూనియన్ చైర్మన్ శ్రీ మానాల మోహన్ అన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు. గ్రామాల అభివృద్ధి అనేది కేవలం మౌలిక వసతులకే పరిమితం కాదు... ఆ దిశగా మీరు తీసుకుంటున్న ప్రతి నిర్ణయం బాల్కొండ ప్రజల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోంది. మీ నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతతో బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతుందని మా విశ్వాసం.?? మా నాగేంద్రనగర్ గ్రామ ప్రజల తరపున మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు?? మీ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాం



| | | |
|---|---|---|
| konda | Chittapoor | Construction of CC Road - Bit - 1 |
| konda | Chittapoor | Construction of CC Road - Bit - 2 |
| konda | Nagapoor | Construction of CC Road - Bit - 1 |
| konda | Nagapoor | Construction of CC Road - Bit - 2 |
| konda | Jalalpoor | Construction of CC Road |
| konda | Ethwarpet | Construction of CC Road |
| konda | Baswapoor | Construction of CC Road |
| poor | Padgal | Construction of CC Road - Bit - |
| poor | Padgal | Construction of CC Road - Bit - |
| ndora | Sonpet | Construction of CC Road |
| ndora | Pochampad | Construction of CC Road |
| ndora | Busapur | Construction of CC Road |
| ndora | Elkatoor | Construction of CC Road - Bit |
| ndora | Elkatoor | Construction of CC Road - Bit |
| gatla | Nagendra Nagar | Construction of CC Road |

# ఘనంగా ఇఫ్తార్ విందు




**మార్చి 18 (నిజం న్యూస్):** కరీంనగర్ జిల్లా స్టాపర్ మార్చి 18 (జనం స్ఫూర్తి) న్యూస్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు భారీ ఎత్తున ఇఫ్తార్ విందు నిర్వహించబడింది.రంజాన్ పండుగ సోదరభావానికి, క్రమశిక్షణకు మరియు దైవచింతనకు ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సర్వమత సమానత్వాన్ని, లౌకిక విలువలను పెంపొందించే ఉద్దేశంతో ప్రతి ఏటా ఈ వేడుకను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ విందులో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు మరియు నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అందరికీ రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసారు.

# వరకట్నం కోసం గర్భిణిని దారుణంగా హత్య చేసిన భర్త !

**మార్చి 18 (నిజం న్యూస్):** వరకట్నం కోసం గర్భిణిని దారుణంగా హత్య చేసిన భర్త ! నూరేళ్లపాటు కలిసి జీవిద్దామని ప్రేమించి పెళ్లి చేసుకున్న దంపతుల్లో విషాదం చోటుచేసుకుంది. కోరుట్ల పట్టణంలో 8 నెలల క్రితం వివాహం చేసుకున్న వైష్ణవి(19), చిత్తరి హరిబాబు(26)ల మధ్య ఘర్షణలు పెరిగాయి. సోమవారం అర్ధరాత్రి తర్వాత వీరి గదిలో శబ్దం వినిపించినా కుటుంబ సభ్యులు పట్టించుకోలేదు. మంగళవారం ఉదయం వైష్ణవి రక్తపు మడుగులో పడి ఉండగా, హరిబాబు పరారయ్యాడు. వరకట్నం కోసం వేధింపులు, గొడవల నేపథ్యంలో హరిబాబు వైష్ణవిని గొంతు నులిమి, కత్తితో పొడిచి హత్య చేసినట్లు డీఎస్పీ రాములు తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు, మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వైష్ణవి నాలుగు నెలల గర్భిణి అని సమాచారం.



# కరీంనగర్ ఎక్సైజ్ సీఐ రాము ఇంట్లో ఏసీబీ సోదాలు!




కరీంనగర్ జిల్లా **మార్చి 18 (నిజం న్యూస్):** జగిత్యాల జిల్లాలో అర్ధరాత్రి ఏసీబీ సోదాలు ఘటన తీవ్ర చర్చనీయాం శంగా మారింది, కాగా అవినీతి కేసులో కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ సీఐ రామును ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. సోదాల సందర్భంగా భారీ మొత్తంలో నగదు, బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కరీంనగర్ ఎక్సైజ్ సీఐ గుండెటి రాముతో పాటు అతడికి సహకరించిన జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుడు జక్కని వేణును ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. రాము వేములవాడ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన సమయంలో ఒక బెల్లం వ్యాపారి నుంచి పెద్ద మొత్తంలో మామూళ్లు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ సొమ్మును నేరుగా తీసుకోకుండా, ఉపాధ్యాయుడు వేణు బ్యాంకు ఖాతాల ద్వారా తన కుటుంబ సభ్యులకు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. రాము నివాసంలో జరిపిన సోదాల్లో రూ. 20 లక్షల నగదును బంగారం స్వాధీనం చేసుకున్న ఏసీబీ, అదధికారులు నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని ఈరోజు కోర్టులో హాజరు పరిచారు.

# జైపూర్ ఇంటర్ పరీక్షల్లో అవకతవకలు..చర్యలేవి.?

జైపూర్ **మార్చి 18 (నిజం న్యూస్):** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎఫ్.ఏ.సి ప్రిన్సిపాల్ గా కొనసాగి అదే కాలేజీ లో (సెల్ఫ్ సెంటర్) ఇంటర్ పరీక్షలకి సి ఎస్ గా కొనసాగి మాస్ కాపీయింగ్కు పాల్పడిన వారిమీద కఠినంగా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్ని గౌడ్ డిమాండ్ చేశారు.బుధవారం హైదరాబాద్ లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర పరీక్షల నియంత్రణ అధికారి కి ఫిర్యాదు చేశారు.ఇంటర్ జూనియర్ కళాశాలలో మాస్ కాపీయింగ్ కి పాల్పడితే అబ్జర్వర్ టీం నోటీసులు జారీ చేసిందని,అదే కళాశాలకు సంబంధించిన కొంతమంది సిబ్బందిని పరీక్షల్లో ఇన్విజిలేటర్లుగా పాల్గొనకుండా డ్రాప్ చేసిందని తెలిపారు.ప్రస్తుతం తాత్కాలిక చర్యలో భాగంగా ఎపిఎస్సి ప్రిన్సిపాల్ ని బాధ్యతలు తగ్గించి రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియమించారని,అయినప్పటికీ ఎందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించామని,విచారణ కొనసాగుతుందని,నివేదిక వచ్చాక శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని పరీక్షల నియంత్రణ అధికారి హామీ ఇచ్చినట్లు తెలిపారు.పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు పాల్పడినటువంటి వారికి మళ్లీ వాల్యుయేషన్ కి విధులు కేటాయించడం సరైన పద్ధతి కాదని,పరీక్ష ప్రశ్నాపతాల మూల్యాంకనం కి కేటాయించిన డ్యూటీలను వెంటనే రద్దుచేసి విధుల నుండి సస్పెండ్ చేస్తూ కఠిన తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.





# బాసర ట్రిబుల్ ఐటీ వీసీ నీ వెంటనే తొలగించాలి

## ట్రిబుల్ ఐటీ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి పి డి ఎస్ యూ సంపూర్ణ మద్దతు.



**మార్చి 18 (నిజం న్యూస్):** జన్నారపు రాజేశ్వర్ ్రాణాఖ బాసర ట్రిబుల్ ఐటీ ఇంచార్జి వీసీ నీ తొలగించాలని స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పి యూ సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న అమ్మాయి తేజస్విని మరణం యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంతోనే జరిగింది , నిత్యం ఆత్మహత్యలు మరియు అనారోగ్య సంబంధిత కారణాలు ఉన్న పట్టించుకోకపోవడం వలన ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని , విద్యార్థులకు సరిపోయే ఫ్యాకల్టీ లేదని మరియు వైద్య సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రశ్నించే విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని , యూనివర్సిటీలో అవినీతి పెరిగిపోయిందని గత కొన్ని సంవత్సరాలుగా మెస్ కాంట్రాక్ట ఒక్కరికి అప్పగించడం , వంట పాత్రల కొనుగోళ్ళలో కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని, మెయింటనెన్స్ మరియు అనేక పనులలో అవకతవకలు జరిగాయని జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విచారణ జరపాలని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ,నిర్లక్ష్యం బాధ్యతలేని వీసీ నీ , వో ఎస్ డి వెంటనే తొలగించాలనీ డిమాండ్ చేశారు.

# చిన్నశేష వాహనంపై విహరించిన శ్రీ కోదండరాముడు




తిరుపతి, **మార్చి 18 (నిజం న్యూస్):** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు చిన్నశేష వాహనంపై శ్రీ కోదండరాముడు విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కైవల్య జ్ఞాన ప్రాప్తిలో కుండలినీ శక్తి జాగృతం అత్యంత ఉత్కృష్ఠమైనది. ఈ కుండలినీశక్తి సాధారణంగా సర్పరూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన కుండలినీ శక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం.అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు కల్యాణ మండపంలో శ్రీసీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారువాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీ రవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.




# మిరాయ్ రూ.150 కోట్లు.. ఇంకా అదే దూకుడు

అదే సమయంలో హనుమాన్ బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత తేజ సజ్జా.. వరుసగా రెండో రూ.150 కోట్ల హిట్ ను అందుకున్నారు. టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా రీసెంట్ గా మిరాయ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సూపర్ హీరో జోనర్ లో రూపొందిన ఆ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రితికా నాయక్ హీరోయిన్ గా నటించగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ రూపొందించారు. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన మిరాయ్.. ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ అందుకుంది. బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. మేకర్స్ కు మంచి లాభాలు అందించింది. సెప్టెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలి రోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఆ తర్వాత ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్ లో చేరింది. మహేష్ ఫ్లాప్ మూవీ సీక్వెల్ పై ఆశ పడుతున్న డైరెక్టర్.. ఎవరంటే? ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్ల వసూళ్లు రాబట్టింది. రిలీజ్ అయిన మూడో వారాల్లో ఆ మార్క్ అందుకోవడం విశేషం. అదే సమయంలో రీసెంట్ గా ఓవర్సీస్ లోని ఉత్తర అమెరికాలో మూడు మిలియన్ల మార్క్ ను కూడా అందుకుంది. తద్వారా ఈ సీజన్ లో అతిపెద్ద కమర్షియల్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. అయితే థియేటర్స్ లో భారీ పోటీ ఉన్నప్పటికీ.. వివిధ సినిమాలు ఆడుతున్నప్పటికీ.. మిరాయ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుందని చెప్పాలి. సాలిడ్ కలెక్షన్స్ ను సాధిస్తూ సత్తా చాటుతోంది. అదే సమయంలో హనుమాన్ బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత తేజ సజ్జా.. వరుసగా రెండో రూ.150 కోట్ల హిట్ ను అందుకున్నారు. హృతిక్ సాబా: పరిపూర్ణ ప్రేమకు నిర్వచనం సినిమాలో తన నటనతో మెప్పించారు. విలన్ గా మనోజ్ మంచు.. కీలక పాత్రల్లో జగపతిబాబు, శ్రియ శరణ్ నటించగా.. హై ఆక్టేన్ యాక్షన్ తో దృశ్యపరంగా గొప్ప కథనంతో సినిమా రూపొందింది. అన్ని వర్గాల ఆడియన్స్ ను ఆకట్టుకుంది. ఆకర్షణీయమైన కంటెంట్ తో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు మంచి రాబడిని అందించింది. అయితే అదిరిపోయే రివ్యూలు వచ్చినా.. మిరాయ్ టీమ్ టికెట్ల ధరలను పెంచకుండా వసూళ్లు పెరిగేలా చేసింది. సినిమా అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే వారి ఉద్దేశ్యం కలెక్షన్స్ పరంగా హెల్ప్ చేసింది. ఇప్పుడు దసరా సెలవులు కనుక మిరాయ్ వసూళ్లు ఇంకా పెరిగేలా కనిపిస్తోంది. మరి ఫుల్ రన్ లో మూవీ ఎంతటి వసూళ్లు రాబడుతుందో వేచి చూడాలి.






# స్పెషల్ వీడియోతో రిలీజ్ డేట్ అనౌన్స్.. మాస్ జాతర వచ్చేది ఎప్పుడంటే?





ఈ నెల 31 నుంచి థియేటర్లలో హంగామా పక్కా అని తెలుస్తోంది. సితారా ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై ఈ సినిమాను ప్రముఖ ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మించారు. మాస్ మహారాజ రవితేజ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమా మాస్ జాతర. భాను భోగవరపు ఈ సినిమాను కామెడీ, యాక్షన్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కించారు. అయితే ఈ సినిమా ఇప్పటికే రిలీజ్ కావాల్సి ఉండగా మేకర్స్ పలుమార్లు వాయిదా వేశారు. తాజాగా కొత్త రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. ఓ స్పెషల్ వీడియోతో ఫ్యాన్స్ కు మేకర్స్ సర్ ప్రైజ్ ఇచ్చారు. ఈ వీడియోలో హైపర్ ఆది- రవితేజ మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటుంది. అయితే ఈ సినిమా పలు మార్లు వాయిదా పడిన నేపథ్యంలో పాత సీన్స్ కూడా ఇందులో యాడ్ చేశారు. ఇందులో రవితేజను ఆది తొలుత.. అన్నా మాస్ జాతర సినిమా బాగా వచ్చింది. రిలీజ్ ఎప్పుడన్నా? అని అడుగుతాడు. దీనికి రిప్లైగా రవితేజ సంక్రాతికి అని చెబుతారు. తీరా సంక్రాంతి వచ్చాక.. షూటింగ్ లో గాయం వల్ల డీలే అయ్యిందటూ, మే 9 పక్కా అంటూ ఆదికి చెప్తారు. మహేష్ ఫ్లాప్ మూవీ సీక్వెల్ పై ఆశ పడుతున్న డైరెక్టర్.. ఎవరంటే? ఇక ఫైట్ సీన్ లో కాలికి గాయం అవ్వడం వల్ల సినిమా వినాయక చవితి ఆగస్టు 27కు పోస్ట్ పోన్ అయ్యిందని చెప్తారు. దీంతో వినాయకుడి విగ్రహం పట్టుకొని వచ్చి మళ్లీ పోస్ట్ పోన్ అయ్యిందని గుర్తు చేస్తారు. దీంతో ఈసారి పక్కా అక్టోబర్ 31కు రావడం కన్ఫార్మ్ అయ్యిందంటూ కొత్త రిలీజ్ డేట్ రివీల్ చేశారు. దీంతో మాస్ మహారాజ ఫ్యాన్స్ రిలీజ్ కు రెడీ అయిపోతున్నారు. అలాగే అందరిలా కాకుండా వెరైటీగా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడం కూడా నెటిజన్లను ఆకట్టుకుంటుంది. సాబా పరిపూర్ణ ప్రేమకు నిర్వచనం ఇండస్ట్రీలో కార్మికుల సమ్మె, హీరోకు పలుమార్లు గాయాలు అవ్వడం, ఇంకా పలు కారణాల వల్ల సినిమా ఆలస్యం అవుతూ వచ్చింది. రీసెంట్ గానే షూటింగ్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే ట్రైలర్ ను వదిలి.. ఆపై ప్రమోషన్స్ మొదలు పెట్టాలని మేకర్స్ ఆలోచిస్తున్నారు. ఈ సినిమాతో రవితేజ కమ్ బ్యాక్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ధమాకా తర్వాత ఆయన సరైన హిట్ అందుకోలేదు. కాగా, ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్ ప్రేక్షకుల్లో మంచి స్పందన దక్కించుకుంది. ఇందులో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. ఆమె ధమాకా సినిమా తర్వాత రెండోసారి రవితేజతో జతకట్టింది. ఈ సక్సెస్ ఫుల్ జోడీ మరోసారి సినిమాకు పనిచేయడంతో ఈ ప్రాజెక్ట్ పక్కా మంచి విజయం ఖాయమని ఫ్యాన్స్ హోప్స్ పెట్టుకున్నారు. ఈ నెల 31 నుంచి థియేటర్లలో హంగామా పక్కా అని తెలుస్తోంది. సితారా ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై ఈ సినిమాను ప్రముఖ ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మించారు.

# ఆ రెండు పెద్ద సినిమాల ముందు ఓటీటీ పరీక్ష

ఇదిలా ఉంటే ప్రస్తుతం టాలీవుడ్ లోని రెండు భారీ సినిమాలకు సంబంధించిన ఓటీటీ డీల్ ఇంకా పూర్తి అవకపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. సోషల్ మీడియా వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఓటీటీలు కూడా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కోవిడ్ కు ముందు టాలీవుడ్ లో పెద్దగా ఓటీటీ కల్చర్ లేదు. కానీ కోవిడ్ తర్వాత ఓటీటీల వాడకం విపరీతంగా పెరిగిపోయింది. థియేటర్లలో చూసిన సినిమాలను సైతం ఓటీటీల్లో మళ్లీ మళ్లీ చూస్తున్నారు ఆడియన్స్. అందుకే వాటికి డిమాండ్ బాగా ఎక్కువైపోయింది. ఈ నేపథ్యంలో ప్రతీ చిత్ర నిర్మాత రిలీజ్ కు చాలా ముందుగానే తమ సినిమా ఓటీటీ డీల్ ను క్లోజ్ చేసుకుంటున్నారు. కొన్ని సినిమాలైతే కనీసం షూటింగ్ కూడా పూర్తవకుండానే ఓటీటీ డీల్స్ ను పూర్తి చేసుకుంటున్నాయి. ఇలా చేయడం వల్ల నిర్మాతలకు డిజిటల్ రైట్స్ రూపంలోనే తాము పెట్టిన బడ్జెట్ లో చాలా వరకు తిరిగి పొందే అవకాశం లభిస్తుంది. మహేష్ ఫ్లాప్ మూవీ సీక్వెల్ పై ఆశ పడుతున్న డైరెక్టర్.. ఎవరంటే? ఇంకా పూర్తవని ఓటీటీ డీల్ ఇదిలా ఉంటే ప్రస్తుతం టాలీవుడ్ లోని రెండు భారీ సినిమాలకు సంబంధించిన ఓటీటీ డీల్ ఇంకా పూర్తి అవకపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఆ సినిమాలు మరేవో కావు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మారుతి కాంబినేషన్ లో వస్తోన్న ది రాజా సాబ్ మరియు వశిష్ఠ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో రానున్న విశ్వంభర. ఈ రెండు సినిమాలకు సంబంధించిన ఓటీటీ డీల్స్ ఇంకా పూర్తి కాలేదు. విశ్వంభర సినిమాను నెక్స్ట్ ఇయర్ కు పోస్ట్‌పోన్ చేయడంతో వీఎఫ్ఎక్స్ వర్క్స్ పూర్తయ్యాక ఈ సినిమా డిజిటల్ డీల్ ను క్లోజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. ఇక రాజా సాబ్ విషయానికొస్తే ట్రైలర్ ను రిలీజ్ చేయడానికి ఇది కూడా ఒక రీజన్ అని తెలుస్తోంది. రీసెంట్ గా రిలీజైన రాజా సాబ్ ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ రావడంతో పాటూ ట్రైలర్ లోని విజువల్స్ కూడా చాలా గ్రాండ్ గా ఉన్నాయి. ట్రైలర్ రిలీజయ్యాక రాజా సాబ్ పై అంచనాలు మరింత పెరిగాయి. అంచనాలు పెరగడంతో వీలైనంత త్వరగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ ను క్లోజ్ చేయాలని నిర్మాతలు భావిస్తున్నారట. మరి ఈ రెండు సినిమాలూ ఓటీటీ డీల్స్ తో ఎలాంటి రికార్డులు సృష్టిస్తాయో చూడాలి.

# మహేష్ ఫ్లాప్ మూవీ సీక్వెల్ పై ఆశ పడుతున్న డైరెక్టర్..



ఎవరంటే? మహేష్ బాబు ఇప్పటివరకు ఎన్నో సినిమాల్లో నటించారు. అందులో కొన్ని హిట్స్ ఉన్నాయి. మరి కొన్ని ఫ్లాప్స్ కూడా ఉన్నాయి. మహేష్ బాబు ఇప్పటివరకు ఎన్నో సినిమాల్లో నటించారు. అందులో కొన్ని హిట్స్ ఉన్నాయి. మరి కొన్ని ఫ్లాప్స్ కూడా ఉన్నాయి. వాటన్నింటిని దాటుకుంటూ తన సినీ కెరీర్ ని ముందుకు సాగిస్తున్నారు. అయితే అలాంటి మహేష్ బాబు నటించిన ఓ ఫ్లాప్ మూవీకి.. అవకాశం వస్తే రీమేక్ చేస్తాను అంటున్నారు ఓ డైరెక్టర్. ఈ విషయం వినగానే అందరూ ఆశ్చర్యపోతారు. ఎవరైనా హిట్ సినిమాని రీమేక్ చేయాలనుకుంటారు కానీ ఈ డైరెక్టర్ ఏంటి ఫ్లాప్ సినిమాని రీమేక్ చేస్తానంటున్నారు అని.. కానీ ఈ డైరెక్టర్ కి మహేష్ బాబు నటించిన ఆ ఫ్లాప్ మూవీనే చాలా బాగా నచ్చిందట. ఈ సినిమాలో డాక్టర్ ఒక విషయం చెబుతాడు. మనందరి జీవితంలో ఒక సైకోనెస్ అనేది ఏదో ఒక మూలన ఉంటుంది. రోడ్డు మీద మనం అలా నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే అలా చూస్తాం. ఆ టైంలో ఆ వ్యక్తి చనిపోకపోతే అబ్బా చనిపోలేదా అని అనుకుంటాం. అలా ఒక రకమైన సైకోనెస్ ఉంటుంది. అయితే అందరిలో అది కాస్త తక్కువ ఉంటుంది. కానీ వీడికి కాస్త ఎక్కువ ఉందని విలన్ గురించి చెబుతాడు. అది నిజమే.. ఒకవేళ నేను ఏదైనా సినిమా రీమేక్ చేయాలి అనుకుంటే కచ్చితంగా స్పైడర్ మూవీని రీమేక్ చేస్తాను” అంటూ ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. %యాశ్రీంశీ =ఘుఎ% - దీపికా పదుకొణే లో కూడా కంగన దాగి ఉందే! ప్రస్తుతం ఈ డైరెక్టర్ మాట్లాడిన వీడియో నెట్టింట వైరల్ గా మారడంతో చాలామంది నెటిజన్లు స్పైడర్ మూవీని ఇప్పటివరకు చాలా సార్లు చూసాం. కానీ ఈ డైరెక్టర్ అంచనా వేసినట్లు మేమైతే ఊహించలేకపోయాం. స్పైడర్ మూవీ చూడడం కన్నా ఈ డైరెక్టర్ తన మాటలతో హీరో, విలన్ పాత్రల గురించి చెప్పడంతో మళ్ళీ సినిమా చూడాలనే ఆసక్తి కలుగుతోంది అంటూ కామెంట్స్ పెడుతున్నారు. సాయి మార్తాండ్ విషయానికి వస్తే.. ఆయన రీసెంట్ గానే లిటిల్ హార్ట్స్ మూవీతో మొదటిసారి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. మొదటి సినిమానే బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో ఈయన గురించి ఇండస్ట్రీ మొత్తం మాట్లాడుకుంటుంది. డైరెక్టర్ సాయి మార్తాండ్ ఎవరో కాదు ఒకప్పటి దిగ్గజ దర్శకుడు బి.వి. ప్రసాద్ మనవడే. అలా ఆయన చనిపోయాక.. వారి ఫ్యామిలీ నుండీ డైరెక్టర్ గా ఇండస్ట్రీకి ఎవరు రాలేదు. కానీ మళ్ళీ తాత అడుగుజాడల్లో నడుస్తూ డైరెక్టర్ గా సాయి మార్తాండ్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.



# అనుష్క విడ్డూరం విన్నారా?

బాహుబలి రెండు భాగాలు పాన్ ఇండియాలో ఎంత పెద్ద విజయం సాధించాయో తెలిసిందే. ఆ విజయాల్ని టీమ్ అంతా ఎంత గొప్పగా ఎంజాయ్ చేసారో కూడా తెలిసిందే. రాజమౌళి, ప్రభాస్, రానా, రమ్యకృష్ణ, చిత్ర నిర్మాతలు ఇలా టీమ్ అంతా ఆ విజయాన్ని ఎంతగానో ఆస్వాదించారు. టాలీవుడ్ నుంచి రిలీజ్ అయిన తొలి పాన్ ఇండియా సక్సెస్ అవ్వడంతో చిత్రబృందం ఆనందానికి అవదుల్లేవ్. దేశ విదేశాల్లోనూ ఆ సినిమాకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. బాక్సాఫీస్ వద్ద 2000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డులు సృష్టించింది. మహేష్ ఫ్లాప్ మూవీ సీక్వెల్ పై ఆశ పడుతున్న డైరెక్టర్.. ఎవరంటే? రీ- రిలీజ్ తో ఎంజాయ్ చేస్తా: ఇంత గొప్ప సక్సెస్ ని టీమ్ అంతా ఎంతో గొప్పగా ఆస్వాదించారు. అయితే ఇదే సినిమా సక్సెస్ ని తాను ఎంత మాత్రం ఆస్వాదించలేదని షాక్ ఇచ్చింది అనుష్క శెట్టి. రెండు భాగాల్లోనూ అనుష్క నటించిన సంగతి తెలిసిందే. ఒక భాగంలో ప్రభాస్ కు భార్యగా, మరో భాగంలో ప్రభాస్ కు తల్లి పాత్రలో నటించింది ప్రేక్షకుల్ని అలరించింది. కానీ ఈ సినిమా విజయాన్ని మాత్రం తాను మనస్ఫూర్తిగా ఆస్వాదించలేకపోయానన్నారు. కానీ ఆసక్సెస్ ని మాత్రం 2025లో ఆస్వాదిస్తానంటోంది. హృతిక్ సాబా: పరిపూర్ణ ప్రేమకు నిర్వచనం చేతిలో కావాల్సినంత సమయం: అవును బాహుబలి రెండు భాగాలు ఒకే భాగంగా ది ఎపిక్ పేరుతో అక్టోబర్ 31న రిలీజ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈసారి మాత్రం సినిమా చూసి బాగా ఎంజాయ్ చేస్తానంది. మరి ఏ కారణంగా ఎంజాయ్ చేయలేకోయిందంటే? ఓ ప్రత్యేక కారణం చెప్పుకొచ్చింది. %-%బాహుబలి%-% రిలీజ్ సమయంలో ప్రచార కార్యక్రమాలు..ఇతర పనులు ఎక్కువగా ఉండటంతో మనస్ఫూర్తిగా ఆస్వాదనపై దృష్టి పెట్టలేకపోయానంది. ఇప్పుడు చేతిలో కావాల్సినంత తీరిక సమయం ఉండటంతో ఈసారి అంతకు మించి ఎంజాయ్ చేస్తానంది. %యాశ్రీంశీ =ఘుఎ% - ఆ రెండు పెద్ద సినిమాల ముందు ఓటీటీ పరీక్ష ది ఎపిక్ కి అనుష్క రివ్యూ: నిర్మాత శోభు ఈ విషయం చెప్పిన తర్వాత తానెంతో ఎగ్జైట్ మెంట్ కు గురైనట్లు తెలిపింది. అందుకే ఈసారి %-%బాహుబలి%-% చూసి తనివితీరా ఆస్వాదిస్తానంది. ఎంజాయ్ చేయడమే కాదు. ఆ సినిమాకు తన రేంటిగ్ కూడా సోషల్ మీడియా వేదికగా షేర్ చేయాలంటూ అభిమానులు అడుగుతున్నారు. తన రివ్యూ ఏంటి? అన్నది అప్పుడే ఇచ్చేసామని..ఈసారి అనుష్క వంతు అంటూ పోస్టులు పెడుతున్నారు. బాహుబలి ది ఎపిక్ కి కూడా మంచి రెస్పాన్స్ వస్తుందని అంచనాలున్నాయి.



# దీపికా పదుకొణే లో కూడా కంగన దాగి ఉందే!

వివాదం రానంత సేపే మౌనం..వస్తే విశ్వరూపం ఎలా ఉంటుంది? అన్నది బాలీవుడ్ నటి కంగనా రనౌత్ చాలా సార్లు బాలీవుడ్ కి చూపించింది. ఆ విషయంలో కంగన ముందున్న ప్రత్యర్థి ఎంత బలవంతుడైనా ఢీ అంటే ఢీ అనే బరిలోకి దిగుతుంది. తాను చెప్పాలనుకున్నది సూటిగా ముఖం మీదనే చెబుతుంది. అందులో ఎలాంటి దాపరికాలు ఉండవు. అది నిర్మాతతో గోడవైనా..దర్శకుడితో లొల్లి అయినా...హీరోతో వివాదమైనా? కంగన రియాక్షన్ లో ఎలాంటి మార్పు ఉండదు. మాటకు మాట..దెబ్బకు దెబ్బ సమాధానం అన్న తీరులో కంగన విధానం కనిపిస్తుంది. %యాశ్రీంశీ =ఘుఎ% - మహేష్ ఫ్లాప్ మూవీ సీక్వెల్ పై ఆశ పడుతున్న డైరెక్టర్.. ఎవరంటే? ఆ రెండింటినీ మించి గొప్ప సినిమాల్లో: ఇలాంటి నటిని బాలీవుడ్ మునుపెన్నడు చూడలేదు. ఎంతో మంది నటీమణులు వస్తుంటారు. పోతుంటారు. కానీ కంగనతో మాత్రం జాగ్రత్తగా ఉండాలని అప్పటి నుంచి బాలీవుడ్ కూడా అలెర్ట్ అయింది. తాజాగా దీపికా పదుకొణేలో కూడా కంగన లాంటి ఫైరింగ్ యాంగిల్ దాగి ఉందని ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. ఇప్పటికే టాలీవుడ్ లో రెండు పాన్ ఇండియా ప్రాజెక్ట్ లు వదులుకున్న నేపథ్యంలో వాటిపై దీపిక ఎలా రియాక్ట్ అయిందో తెలిసిందే. ఆ రెండు ఛాన్సులను తనకు ఓ జుజూబీ లాంటివని కొట్టి పారేసింది. అంతకు మించిన గొప్ప సినిమాల్లో పనిచేసే ప్రతిభావంతురాలునని కాలరెగరేసింది. హృతిక్ సాబా: పరిపూర్ణ ప్రేమకు నిర్వచనం ఘాటుగా..ధీటుగా స్పందన: తాజాగా మరోసారి తనలో డేరింగ్ యాంగిల్ ని బయట పెట్టింది. తాను ముక్కు సూటి మనిషినని...డొంక తిరుగుడు సమాధానాలుండవ్ అంది. విలువల కోసం ఎంత దూరమైనా వెళ్తానంది. తప్పు చేస్తే ఎదుట వారినైనా ప్రశ్నిస్తా నంది. కష్టమైనా ఇష్టంతో పని చేస్తాను తప్పు దేనికి రాజీ పడే వ్యక్తిని కాదంది. ఎంతటి వారి ముందైనా తల దించే ప్రసక్తే లేదంది. తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం తనకేంటని? ఎలాంటి తాటకు చప్పుళ్లకు తాను భయపడే రకాన్ని కాదని వెల్లడించింది. ఇంత వరకూ దీపికా పదుకొణే ఏ విషయంలో ఇంత ఘాటుగా..ధీటుగా స్పందించలేదు. ఆ రెండు పెద్ద సినిమాల ముందు ఓటీటీ పరీక్ష రెండు చిత్రాలతో బిజీ: తొలిసారి టాలీవుడ్ సినిమాలతో తలెత్తిన వివాదం నేపథ్యంలో ఇలా రియాక్ట్ అయింది. బాలీవుడ్ లో కూడా కొన్ని విమర్శలు అప్పుడప్పుడు ఎదుర్కుంది. కానీ వాటిని అప్పట్లో పెద్దగా పట్టించుకోలేదు. కానీ పాన్ ఇండియా సినిమాల విషయంలో తలెత్తిన వివాదంలో మాత్రం తానెంత మాత్రం తగ్గలేదని మరోసారి ప్రూవ్ అయింది. ప్రస్తుతం దీపికా పదుకొణే బన్నీ 22వ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. అలాగే బాలీవుడ్ లో కింగ్ చిత్రలోనూ నటిస్తోంది.